ప్రారంభోత్సవానికి ఇండోర్ స్టేడియంను సిద్ధం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియంలో అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి వినాయక సాగర్ వద్ద నిర్మిస్తున్న మార్కెట్ గదులు, ఇందిరా మైదానం వద్ద నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం పనులు ఆలస్యం గా చేస్తున్నారని, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తి అయినా చిన్నచిన్న పనుల్లో ఆలస్యం చేయకుండా పనులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఈ ఇండోర్ స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, జిమ్, తదితర క్రీడా కోర్టులు ఉంటాయి. వినాయక సాగర్ సమీపంలోని ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద నిర్మిస్తున్న మార్కెట్ గదుల నిర్మాణ పనులు పరిశీలించారు. ప్లాన్ ప్రకారం ఒక్క ఫ్లోర్ అయినా స్లాబ్ వేసి గదులను నిర్మించాలని అన్నారు. అన్ని పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, ఏఈ కామ్ ప్రతినిధి అనిల్ తదితరులు ఉన్నారు.

బిల్డింగ్ వర్కులకు సంక్షేమ బోర్డు నిధులు విడుదల చేయాలి: సిఐటియు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని బిల్డింగ్ వర్కుల జనరల్ బాడీ సమావేశం ఆర్ వెంకటేష్ అధ్యక్షుడు జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్లు వేలాదిమంది ఉన్నారని వారికి సంక్షేమ బోర్డు నుండి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బిల్డింగ్ వర్క్లకు క్లైములు గాని సంక్షేమ బోర్డు నుంచి విడుదల చేయాలని ఉన్న నిధులను పక్కదారి కి మళ్లించడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పుత్తూరులోని తాసిల్దార్ ఆఫీస్ దగ్గర 40 సంవత్సరాలుగా పనికి వచ్చి వెళ్లేవారని ఆ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్పందించి బిల్డింగ్ వర్క్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్, శివకుమార్, ముని శంకర్, గోవింద్ రెడ్డి, మోసెస్, నర్సింహులు, శరవణ, ఆటో వర్కర్స్ జిల్లా కార్యదర్శి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి రోగులకు ముక్కంటి అన్నప్రసాదం

ధర్మకర్తల మండలి నిర్ణయంపై ప్రశంసల వెల్లువ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి రోగులకు ముక్కంటి ఆలయం నుంచి అన్నప్రసాదం పంపిణీకి బుధవారం మళ్లీ శ్రీకారం చుట్టారు. ధర్మకర్తల మండలి నిర్ణయంపై పురప్రజల నుంచి ప్రశంసల వెల్లువ కురుస్తోంది. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిత్యం ముక్కంటి ఆలయం నుంచి అన్నప్రసాదం పంపేవారు. దీంతో పేద రోగులు, వారి బంధువులు ఆకలి తీర్చుకునే వారు. అయితే రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తరువాత ముక్కంటి ఆలయం నుంచి ఆస్పత్రికి పంపే అన్నప్రసాదం ఆపేశారు. దీంతో పేద రోగులు అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు శ్రీనివాసులు ఈ సమస్యను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించడంతో ప్రభుత్వ ఆస్పత్రికి అన్నప్రసాదం పంపాలని ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేశారు. ఆరు నెలల కిందటే ఈ అజెండా ఆమోదించారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అమలు చేయడం ఆలస్యమైంది. ఎట్టకేలకు ఈ తీర్మానం అమలు చేయడంతో శ్రీకాళహస్తి వాసులతో పాటు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై నిత్యం ముక్కంటి ఆలయం నుంచి అన్నప్రసాదం ప్రభుత్వ ఆస్పత్రికి పంపనున్నారు. ఈ అన్నప్రసాదం పంపిణీ ప్రారంభోత్సవం సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందే రోగులతో పాటు వారికి సహాయంగా ఉన్న ఒకరికి అన్నప్రసాదం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. హాస్పిటల్ కు ప్రతిరోజు ప్రజలు అధికంగా వచ్చి వైద్య చికిత్సలు పొందుతుంటే, వారికి సహాయకులుగా వచ్చేవారు సైతం మధ్యాహ్నం అన్నం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం తరఫున ప్రతినిత్యం 100 మందికి అన్న ప్రసాద వితరణ చేయాలని ధర్మకర్తల మండలిలో తీర్మానించి అమలులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ విజయలక్ష్మి, ధర్మకర్తల మండలి సభ్యులు జయశ్యామ్, చింతామణి పాండు, ఆలయ అధికారులు నాగభూషణం నాయక్, చైర్మన్ సీసీ సుదర్శన్ నాయుడు, గిరి ప్రసాద్ గౌడ్, కోలా వెంకటేశ్వర్లు, వల్లం గోపి, బాలగౌడ్, సుధీర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సుగుణమ్మ ఆధ్వర్యంలో కులవృత్తుదారులతో వినూత్న నిరసన

అక్రమ అరెస్టుకు నిరసనగా తిరుపతి నియోజకవర్గంలో 22వ రోజు

విశాలాంధ్ర - తిరుపతి : నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తిరుపతి నియోజకవర్గంలో 22వ రోజు సుగుణమ్మ గారి ఆధ్వర్యంలో కులవృత్తుదారులతో వినూత్న నిరసన తెలియజేయడం జరిగింది.. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు అనుబాక లక్ష్మి. నరసింహ యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో కుల ఉరికేదారులకి 90% సబ్సిడీతో పనిముట్లు అందించడం జరిగింది. ఈరోజు ఆ పథకం లేదు అందువల్లే కులవృత్తుదారులందరూ రోడ్డుమీద పడిపోవడం జరిగిందని వారు తెలియజేశారు. బీసీలకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించింది చంద్రబాబు నాయుడు గారిని అదేవిధంగా రజకులకి దోబీ ఘాట్లు గాని. అత్యంత విలువైన స్థలాలు వారికి ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారి తెలుగుదేశం ప్రభుత్వం ఉందని. బెస్త కులస్తులకి చేపల వేట రోజుల్లో ప్రతి ఒక్క కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు వారికి ఇచ్చి ఆదుకున్నది తెలుగుదేశం పార్టీ అదేవిధంగా నాటు పడవలు ఉచితంగా ఆదుకున్నారని. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే వడ్డెరలతో గానీ. కుమ్మరి కులస్తులకు. చెప్పులు కుచ్చుకునే వారికి 50 సంవత్సరాలకే పింఛన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టింది తెలుగుదేశం పార్టీ అదేవిధంగా గుత్తి దారులు ఏదైనా అకస్మాత్తు మరణిస్తే వారి కుటుంబానికి చంద్రన్న బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అందుకే ఈరోజు కులవచ్చిదారులందరూ నారా చంద్రబాబునాయుడు గారికి మద్దతుగా రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలియజేస్తున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రుద్ర కోటి సదాశివం. విశ్వబ్రాహ్మణ నుండి మనోహర్ ఆచారి. వడ్డెర సంఘం నుండి శ్రీరాములు. సుబ్రమణ్యం. రజకుల నుండి రాజయ్య. బెస్త కులస్తులు భక్తవత్సలం. కుమ్మర నుండి తులసీదాస్. చర్మకారుల నుండి సుబ్బయ్య. వాళ ముని. పెంచలయ్య. గాండ్ల వృత్తిదారుల నుండి విశ్వనాథం. జగన్నాథం. భావన కార్మికులు సుబ్రమణ్యం. పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి. ఆర్ సి మునికృష్ణ. బుల్లెట్ రమణ. సుర సుధాకర్ రెడ్డి. పులిగోరు మురళీకృష్ణ రెడ్డి. ఊట్లసురేంద్ర నాయుడు. భాస్కర్ యాదవ్. శ్రీధర్ వర్మ. చిన్న బాబు. మహేష్ యాదవ్. మన శేఖర్ రాయల్. మన్యం శ్రీనివాసులు. రజనీకాంత్. రామ్మూర్తి రాయల్. మహబూబ్ బాషా. వేణుగోపాల్నాయుడు సుబ్బు యాదవ్.సింగంశెట్టి. సుబ్బరామయ్య. తిరుమల కేశవులు. లక్ష్మీపతి నాయుడు. సరోజమ్మ. రేవతి. కె.వి రమణ .సుజాత. సింధుజ. మంజుల. భారతి. అనిత. జాహ్నవి. హేమ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష

పుదుకుప్పం ఆరోగ్య సురక్ష క్యాంపులో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.బుధవారం అంభాకం గ్రామ సచివాలయ పరిధిలోని పుదుకుప్పం తమిళ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎంపిటిసి శరవణ అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది.ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి,దాసుకుప్పం గ్రామ సర్పంచ్ రవి రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. వీరికి ప్రాథమిక పరీక్షలు కూడా చేస్తారన్నారు. తద్వారా గుర్తించిన వ్యాధిగ్రస్తులను జగనన్న క్యాంపులో వైద్యులు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తారన్నారు.సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపులను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.షుగర్,బీపీ,రక్త పరీక్షలు వ్యాధిగ్రస్తులకు నిర్వహించి ఇందుకు తగ్గట్టు మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. తదనంతరం దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ అనిత, తిరుపతి రుయా గైనకాలజిస్ట్ సంధ్య,చిన్నపిల్లల వైద్యనిపుణులు ప్రవళిక తదితర బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఇందులో బాగానే జగనన్న సురక్ష క్యాంపుకు 362 మంది రోగులు పాల్గొన్నారు.ఇందులో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా పదిమందికి కంటి అద్దాలను అందించినట్టు సంబంధిత సెక్రటరీ మాధవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, ఫార్మాసిస్టు భార్గవి,ఎంపిహెచ్ఈ ఓ సుబ్రహ్మణ్యం,ఎంఎల్ హెచ్పిలు , ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, వీఆర్వో శేఖర్,అంగన్వాడి సూపర్వైజర్ చెంచులక్ష్మి,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పలువురు ఆరోగ్య సిబ్బంది,గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి 'రక్ష' జగనన్న ఆరోగ్య సురక్ష

తిరుమల కుప్పంలో మెడికల్ క్యాంపు ప్రారంభం చేసిన మంత్రి ఆర్కే ఎమ్మెల్యే రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలం తిరుమల కుప్పం పంచాయతీలో నగరి ఎమ్మెల్యే మంత్రి రోజా పుత్తూరు మండలంలోని తిరుమలకుప్పం లో మెడికల్ క్యాంపు ప్రారంభం. ప్రజారోగ్యానికి 'రక్ష' జగనన్న ఆరోగ్య సురక్ష అని, ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా చేపడుతున్నామని పుత్తూరు మంత్రి రోజా పేర్కొన్నారు.పుత్తూరు మండలంలోని తిరుమలకుప్పం లో జగనన్న ఆరోగ్య సురక్ష కింద మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా రోగులను పలుకరించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రాలను, ఫోల్డబుల్ కిట్లను ఆవిష్కరించారు ఈ సంధర్భంగా మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుతో నూతన ఒరవడికి నాంది పలికామన్నారు దేశంలో ఎవరూ ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు సీఎం జగనన్న వైద్య ఆరోగ్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు ప్రజారోగ్య రంగంలో కీలక పాత్ర ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటినీ జల్లెడ పడుతున్నామన్నారు ఏ ఇంట్లో ఎలాంటి అనారోగ్య సమస్యలున్నా గుర్తించేలాసర్వేనిర్వహిస్తున్నమన్నారు ఇంటి దగ్గరే 7 రకాల పరీక్షలు చేసి వివిధ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు వెల్లడించారు అనంతరం గ్రామంలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి స్పెషలిస్టు డాక్టర్లతో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు రోగం నయం అయ్యే దాకా సంబంధిత వ్యక్తిని చేయిపట్టి నడిపిస్తామన్నారు ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరాపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ప్రైవేటు వ్యక్తుల గుప్పెట్లో సత్యవేడు సబ్ రిజిస్టర్ కార్యాలయం

భూ రిజిస్ట్రేషన్ సాఫీగా పూర్తి కావాలంటే వారిని ఆశ్రయించాల్సిందే

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల హవా కొనసాగుతుంది.భూక్రయ విక్రయాలు సాఫీగా పూర్తి కావాలంటే అక్కడ అనధికారికంగా కొనసాగుతున్న ప్రైవేటు వ్యక్తులను కొనుగోలుదారులు ఆశ్రయించే పరిస్థితి దాపరించాయి. పైగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత కొన్నేళ్లుగా తిష్ట వేసిన ప్రైవేటు వ్యక్తుల ద్వారానే సత్యవేడు సబ్ రిజిస్ట్రర్గా పనిచేస్తున్న రూపవాణి భూ క్రయ విక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కాసుల దందాను కొనసాగిస్తున్నట్టు ఆరోపణలు మిన్నంటుతున్నాయి.దీంతోపాటు కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవ్వాలంటే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పాగా వేసిన ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తే తప్ప పనులు జరగడం లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకవేళ బయట ఉన్న దాక్యుమెంటరీ వ్యక్తులు ద్వారా భూరిజిస్ట్రేషన్కి వెళ్తే సంబంధిత సబ్ రిజిస్టర్ అధికారిని అనేక కొర్రీలు పెట్టడం షరా మామూలుగా మారినట్టు బాధితులు పలువురు వాపోతున్నారు.కార్యాలయంలో తిష్ట వేసిన ప్రైవేటు వ్యక్తుల ద్వారానే సంబంధిత సబ్ రిజిస్టర్ అధికారులకు ఆమ్యామ్యాలు పోతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా ప్రస్తుతం సత్యవేడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ అధికారినిగా రూపవాణి,సీనియర్ అసిస్టెంట్గా లత,జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న విశ్వనాథ్ డిప్యూటేషన్ పై రేణిగుంటలో పనిచేస్తున్నట్టు సబ్ రిజిస్టర్ అధికారి పేర్కొన్నారు.దీంతోపాటు కార్యాలయ అటెండర్గా ధనుష్ యాదవ్ పనిచేస్తున్నారు.అయితే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేయాల్సిన ధనుష్ యాదవ్ ఆచూకీ కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఒక్కరోజు కూడా అటెండర్ విధులకు హాజరవుతున్నట్టు దాఖలాలు కనిపించడం లేదు.పైగా విధులకు వస్తున్నారా లేదా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది.ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం అధికారికంగా ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నారు.వీరితోపాటు ప్రైవేటు వ్యక్తులకు సంబంధించి బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన ఒకరు ఏకంగా కార్యాలయంలో కంప్యూటర్ ఎదుట కూర్చుని క్రయ విక్రయ దారులకు అవసరమైన డాక్యుమెంటేషన్,ఈసీలు,భూముల విలువకు సంబంధించిన వివరాలు అందిస్తూ పనులన్నీ చక్కబెడుతున్నారు.దీంతోపాటు సత్యవేడు పట్టణానికి చెందిన మరొకరు భూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారిని పిలిపించుకొని వారితో బేరసారాలు ఆడడంతోపాటు వేలు ముద్రలు సేకరించడం భూరిజిస్ట్రేషన్ సాఫీగా జరిగేటట్టు చూడడంలో అందవేసిన చేయిగా మారినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతిని పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో డాక్యుమెంటర్స్ రైటర్స్ కానీ,ప్రైవేటు వ్యక్తుల హవాను దూరంగా ఉంచాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పక్రియకు ఇటీవల శ్రీకారం చుట్టింది.అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇప్పటికీ పాత విధానాన్ని కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తుల హవా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనసాగుతూనే ఉంది.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి సత్యవేడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రైవేటు వ్యక్తుల హవాను నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకోవాలని క్రయవిక్రయదారులు కోరుతున్నారు.దీంతోపాటు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి తంతుపై సంబంధిత ఏసీబీ అధికారులు కూడా ఓ కన్నేయాలని వాదనలు వినిపిస్తున్నాయి.

అన్ని శాఖలలో బిసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలి

రాష్ట్ర బీసీ శాసన సభ కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్

విశాలాంధ్ర- తిరుపతి : అన్ని శాఖలలో బిసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలి అని రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాసన సభ కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్ రాజగొల్ల అన్నారు.బుధవారం తిరుమల శ్రీవారి దర్శన అనంతరం స్థానిక శ్రీ పద్మావతి అతిథి గృహం తిరుపతి చేరుకుని కమిటీ చైర్మన్ గారు, సభ్యులు మరియు విశాఖ పట్నం ఎమ్మెల్సీ శ్రీనివాస రావు సంబంధిత అధికారులతో కలిసి బిసి నాయకుల తో సమావేశమై పలు అంశాలపై చర్చించి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు.మధ్యాహ్నం శ్రీ పద్మావతి అతిథి గృహం తిరుపతి నందు జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీధర్ రెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారుల కార్యాలయాల్లో వెనుక బడిన తరగతుల కులాలకు సంబంధించిన పోస్టుల భర్తీ పై, అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై కూలంకషంగా పరిశీలించి చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల కొరకు కుల వర్గ పార్టీ వివక్షత లేకుండా అర్హతే ప్రామాణికంగా అమలు చేస్తున్నారని దీనివలన అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరుతోందని అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. వెనుకబడిన తరగతులకు సంబంధించిన రోస్టర్ పాయింట్ల లో అందుకు సంబంధించిన కేటగిరీ వారిని మాత్రమే నియామకం చేయాల్సి ఉంటుందని రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా సక్రమంగా అన్ని శాఖలలో అమలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ గారు బీసీ సంక్షేమ హాస్టళ్లకు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఏదేని సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన మరమ్మత్తులు అత్యవసర నిధులు గురించి తెలిపితే ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి తగు చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో పలు ఎస్సి బిసి సంక్షేమ హాస్టళ్లకు అత్యవసర మరమ్మతులకు దాతల నుండి నిధులు సమకూర్చి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలోని అందరు అధికారులు బిసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.అనంతరం కమిటీ చైర్మన్ ను, సభ్యులను జిల్లా కలెక్టర్ శాలువా కప్పి మోమెంటో అందచేసి సన్మానించారు. కార్యక్రమ అనంతరం కమిటీ చైర్మన్, సభ్యులు పట్టణంలోని వివిధ బిసి సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి భాస్కర్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటు బ్యాంకులకు ధీటుగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్

గూడూరులో ఘనంగా క్రెడిట్ ఔట్ రీచ్ 2023 కార్యక్రమం -రూ. 7.23 కోట్ల నగదు చెక్కుల పంపిణీ
డిజిటల్ సేవలు, సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి -ఏపీజీబీ బ్యాంక్ చైర్మన్ రాజీవ్ కశ్యప్ వెల్లడి

విశాలాంధ్ర - గూడూరు : ప్రయివేటు బ్యాంకులకు ధీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పనిచేస్తోందని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ కోరారు. గూడూరు పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో బుధవారం నిర్వహించిన రుణ విస్తరణ కార్యక్రమాన్ని - 2023 (క్రెడిట్ ఔట్ రీచ్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ మాట్లాడుతూ ప్రవేటు బ్యాంకులకు ధీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలు అందిస్తోందన్నారు. ఖాతాదారులకు అనేక రకాల రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులలో డిజిటల్ సేవలు, సామాజిక భద్రతా పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖాతాదారులు సమీపంలో ఉన్న బ్యాంకులను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు మరింత మెరుగ్గా సేవలందిస్తూ బ్యాంకు అభివృద్ధికి దోహదపడాలన్నారు. అనంతరం బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్, ఆర్ఎం మోహన్ రెడ్డిల చేతులమీదుగా లబ్ధిదారులకు 7కోట్ల 23లక్షల రూపాయల నగదు చెక్కును అందించారు. అలాగే ఆటో డ్రైవర్లకు, రైతులకు నూతన వాహనాలకు సంబంధించిన తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజనల్ మేనేజర్ మోహన్ రెడ్డి, లీడ్ మేనేజరు సుభాష్, చీఫ్ మేనేజరు ఆంజనేయులు, గూడూరు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ ఎం. వెంకటేశ్వరరావు, తిరుపతి, నెల్లూరు జిల్లాల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఖాతాదారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మేము సైతం - బాబు కోసం రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - నారాయణవనం :జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా " మేము సైతం - బాబు కోసం" రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సత్యవేడు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్య దర్శకులు, మహిళ కమిటీ అధ్యక్షులు, అన్ని అనుబంధ కమిటీ సభ్యులు, క్లసర్ ఇన్చార్జిలు, యూనిటీ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, ఐ టి డి పి కోఆర్డినేటర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టీడీపీ అవినీతి చేసిందని ప్రజలు నమ్ముతున్నారని విషప్రచారం చేస్తున్నాయి. వాస్తవ పరిస్థితి మరోలా ఉండటంతో వైసీపీ విడుదల చేయిస్తున్న సదరు సర్వేలను చూసి ప్రజలందరూ తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జడ్పీ జిఈవో

విశాలాంధ్ర - నారాయణ వనం : మండల కేంద్రంలోని నారాయణ వనం స్థానిక ఈశ్వర యానాది కాలనీ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ పి. ప్రభాకర రెడ్డి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టిక పలు రికార్డులు పరిశీలించిన పిదప తరగతి గది లోని విద్యార్థులతో మాట్లాడి, విద్యా భోధన ఏవిధంగా జరుగుచున్నది, టీచర్లు మీకు అర్థమయ్యే విధంగా పాఠాలు చెబుతున్నారా? లేదా? అని అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులతో పలు సబ్జెక్టు లకు సంబంధించి, ప్రశ్నలు అడిగి, సమాధానాలు రాబట్టారు. తదుపరి టీచర్లతో మాట్లాడి విద్యార్థులకు మరింత మెరుగైన భోధన అందించాలని సూచించిన జడ్పీ సీఈఓ తదుపరి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నాడు -నేడు క్రింద జరుగుచున్న భవన నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ లో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయవలయునని సంబంధిత అధికారులకు సూచించిన జడ్పీ సీఈఓ పి.ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలచెరువు గడపగడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

- పూల వర్షం కురిపించిన గ్రామస్థులు
- ఎక్కడి సమస్యకు అక్కడే పరిష్కారం
- గడప గడపకు మన ప్రభుత్వంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : గడప గడపలో ఆత్మీయత.. ఆనందం వెల్లివిరిసింది.. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపలో సంతోషాన్ని నింపడంతో జనం జగనన్నకు జేజేలు పలుకుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం రాయలచెరువు పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో గ్రామ సర్పంచ్ మాదాసు మురగయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు పెద్దయెత్తున మహిళలు కర్పూర హారతులు పట్టి పూల వర్షం స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి గడపలో ఆత్మీయతను పంచుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. గ్రామంలో చిన్న పాటి సమస్యలు ఆయన దృష్టికి తెచ్చిన మహిళల ముందే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేయడంతో చేసిన మేలు మరవబోమని తప్పక గెలిపిస్తామని మాట ఇచ్చారు.

అర్హతే ప్రామాణికంగా.. సంక్షేమం..

జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీ అన్న తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకున్నందుకు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వివరించారు. గ్రామంలో స్థానిక మహిళలు సైతం జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో తమకు గౌరవం పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎ వి బ్రహ్మానందం రెడ్డి జడ్పిటిసి సభ్యులు వల్లేటి డిల్లీ రాణీ భానుకుమార్ రెడ్డి, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ మాదాసు హేమలత, పి జిల్లా వ్యవసాయ అడ్వైజర్ కమిటీ చైర్మన్ పి రఘునాథ్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు, దొరస్వామి డివిజన్ల అధ్యక్షులు చిట్టిబాబు నాయుడు, ఎంపిటిసి క్రిష్ణ వేణి, మండల పార్టీ కన్వీనర్ యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు ఆర్ చంద్రబాబు,అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆశీస్సులతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు: మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని మంత్రి ఆర్కే రోజా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిఆశీస్సులతోనగరినియోజకవర్గంలో ప్రతి వార్డులో కూడా నాయకులు కోరుకున్న విధంగా గడప గడప లో మన ప్రభుత్వం కార్యక్రమం లో కోరుకున్న విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు నగరి పట్టణం 15 సంవత్సరాల కలను అక్షరాల 02 కోట్ల 30 లక్షల 36 వేల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సంతమైదానం నందు 31 రూములతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూనగరినియోజకవర్గంలో 2006 లో నగరి పుత్తూరు లను మున్సిపాలిటీ చేసినా మౌలిక వసతులు గాని ఒక మున్సిపాలిటీ కి కావాల్సిన పార్కులు ఎలక్ట్రిక్ క్రిమేషన్ సౌకర్యం షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయలేదని అన్నారు. ఇప్పటికే పుత్తూరులో పార్కు పూర్తి చేయగా ప్రజలు సంతోషంగా పుత్తూరు నగరి లలో ఎలక్ట్రిక్ క్రిమేషన్ సౌకర్యం కల్పించి నట్లు నగరి పట్టణంలో 2.30 లక్షల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ కూడా చేశామని ఎన్నికల లోపు షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిచేస్తామని చెప్పారు. జగనన్న సురక్షతో 11 రకాల సర్టిఫికేట్ లను ప్రజల ఇండ్ల వద్దకే వెళ్లి ఇవ్వడమనేది నభూతో నభవిష్యత్ అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఈ దేశంలోనే ఎవరు చేయని సాహసం చేస్తూ ప్రతి కుటుంభానికి, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అందించిఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చాదానికి మన ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు ఆరోగ్య సురక్షను కూడ అందించడం అనేది ఎవరు మరచిపోరని 2024 లో జగనన్న ఒన్స్ మరి అని ప్రజలందరూ ముక్త కంఠం తో చెప్తున్నారాణి చెప్పారు. నిజంగా జగనన్న లాంటి మనసున్న నాయకుడు మళ్ళి మళ్ళి ఈ రాష్ట్రానికి ము ఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రము భాగుంటుందని మేము మా పిల్లలు బాగుంటారు అని నమ్ముతున్నారంటే జగనన్న చేస్తున్న సుపరిపాలన ఈ రాష్ట్రము కోసం అనుక్షణం జగనన్న ఆలోచించి చేస్తున్న కార్యకమాలేనని చెప్పారు ఈ కార్యక్రమంలో నగరి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు స్టేట్ డైరెక్టర్లు చైర్మన్లు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్ఎడిటర్ కావలెను
విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు
సంప్రదించవలసిన చిరునామా
ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

చిత్తూరు నగరపాలక కౌన్సిల్‌లో రసాభాస
కౌన్సిల్‌లో బైఠాయించిన పలువురు కార్పొరేటర్లు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరపాలక కౌన్సిల్ సమావేశం రసాభాసగా కొనసాగింది. బుధవారం నగర మేయర్ ఆము దా అధ్యక్షతన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వాగ్దానం మేరకు మంజూరైన నిధులను దారి మళ్ళిస్తూ కేవలం మూడు రోడ్ల నిర్మాణానికి కేటాయించడానికి అభ్యంతరం తెలుపుతూ పలువురు వైసిపి కార్పొరేటర్లు ఎమ్మెల్యే శ్రీనివాసులు తో వాగ్వివాదానికి దిగి సమావేశంలో బైఠాయించారు. దీంతో సమావేశంలో కొంతసేపు గందరగోళం నెలకొంది . ఈ మూడు రోడ్లను అజెండాలో తొలగించి ఆ నిధులను అన్ని డివిజన్లకు సమపాళ్ళలో పంచాలని పలువురు వైసిపి కార్పొరేటర్ల డిమాండ్ చేశారు. ఈ మూడు రోడ్ల బిల్లుని వ్యతిరేకిస్తూ కౌన్సిల్ సమావేశాన్ని కొందరు వైసీపీ సభ్యులు బాయ్ కాట్ చేశారు. అనంతరం ఈ మూడు రోడ్లకు ఎలా ఆమోదం తెలిపారంటూ కౌన్సిల్ సమావేశంలో మేయర్ తో వాగ్వివాదానికి దిగిన ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో బైఠాయించారు. దీంతో కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు.

మెరుగైన వైద్యం జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - సోమల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లె పంచాయతీ శీలంవారిపల్లెలో ప్రారంభమైనది. ఈ క్యాంప్ లో ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యకమం యొక్క ముఖ్యఉద్దేశం పేదలకి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైసిపి నాయకులు అమాస మోహన్, నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, నాగభూషణం రెడ్డి, శీలం భాస్కర, అధికారులు పాల్గొన్నారు.

వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - రామకుప్పం : 69 వ జాతీయ వన్య ప్రాణుల సంరక్షణ వారోత్సవాల లో భాగంగా మూడవ రోజు రామకుప్పం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వన్య ప్రాణుల సంరక్షణ పై ననియాల బీట్ కు చెందిన ఫారెస్టు అధికారులు విద్యార్థులకు వ్యాసరచన కాంపిటీషన్ నిర్వహించి పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు వన్య ప్రాణుల కు ఎటువంటి హానికలిగించకుండా వాటి సంరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో ఫారెస్టు అధికారులు సిబ్బంది మరియు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం

విశాలాంధ్ర-పలమనేరు :స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ముఖ్య నాయకులతో సమావేశాన్ని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి గ్రామాల్లోని ప్రజలకు తెలియజేయాలని నాయకులకు సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం, టౌన్ కన్వీనర్ ఎస్ కె ఎన్ జాఫర్, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, కౌన్సిలర్లు కోదండ రామయ్య, రహీమ్ ఖాన్, రవి,ప్రసాద్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,నాగరాజ్, బాగా రెడ్డి, విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి చంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశంలో అదే పలకరింపు అదే ఆదరణ

విశాలాంధ్ర-పలమనేరు :పలమనేరు నియోజకవర్గం పరిధిలోని గంగవరం మండలం గంగ్రాజుపల్లి పంచాయతీ పరిధిలో గంగ్రాజుపల్లి, ఆలకుప్పం, బసవరాజుపురం, జంగాలపల్లి, బండిళ్ళు, అనంతపురం, ఉగిని గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం తెలియజేశారు. అడుగడుగునా నీరాజనాలు తో వర్షం కురిపిస్తూ గజపూల మాలలతో ఆయనకు స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే మినీ మేనిఫెస్టోను వివరించడంతో పాటు వైకాపా అరాచక పాలనపై ఆయన అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, రాజన్న, బత్తి గౌడు,వెంకటేష్ నాయుడు, రాజేంద్ర, సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ అధ్యక్షులు ఆర్ బి సి కుట్టీ,వీ.కోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్,పెద్దపంజాణి మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గణనాధునికి పట్టు వస్త్రాలను సమర్పించిన శైలజ చరణ్ రెడ్డి దంపతులు

విశాలాంధ్ర- ఐరాల : శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మహిళా శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్ పర్సన్ శైలజా చరణ్ రెడ్డి దంపతులు.అగరంపల్లి లోని తమ స్వగృహం నుండి పట్టు వస్త్రాలు మరియు లాంఛనాలతో ఘనంగా బయలుదేరి అగరంపల్లి సత్తమ్మ గుడిలో పూజ ముగించుకొని, కానిపాకం వరసిద్ధి వినాయక స్వామి సన్నిధికి చేరుకోవడం జరిగినది.కాణిపాకంలో ఆలయ పర్యవేక్షకులు కోదండపాణి, మరియు టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబులు వేద పండితుల ఆహ్వానంతో మేల వాయిద్యాల నడుమ వెళ్లి మొదట స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి తదుపరి సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారికి పట్టు వస్త్రాలు లాంఛనాలతో సమర్పించడం జరిగినది. తదుపరి వేద పండితుల ఆశీర్వచనం కల్పించారు.ఈ కార్యక్రమంలో కానిపాకం ఉప సర్పంచ్ విశ్వనాథరెడ్డి, చిన్నకాంపల్లి సర్పంచ్ పురుషోత్తం రెడ్డి ,గుండ్లపల్లి ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి మరియు మారం సురేష్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి మాజీ టెంపుల్ చైర్మన్ మరియు ఐరాల మండలం ఎక్స్ వైస్ ఎంపీపీ జగన్నాథ రెడ్డి, తేనేపల్లి బాబు రెడ్డి , రమేష్, హేమ్ కుమార్, రమాదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

సదుం మండలంలో నాలుగు ఇండ్లలో దొంగలు

విశాలాంధ్ర -సదుం : మండల కేంద్రము సదుం లో మంగళవారం అర్ధరాత్రి వరుస చోరీలు జరిగాయి. కాలేజ్ రోడ్ లో నాలుగు ఇళ్లలో దొంగలు పడ్డారు. ఆంజనేయులు అనే వ్యక్తి తన మామ కు ఆరోగ్యం బాగాలేక మదనపల్లె కు వెళ్ళారు. బుధవారం ఉదయం ఇంటి తలుపులు తీసి వుండటం గమనించి ఆయనకు సమాచారం ఇచ్చారు. అదేవిధంగా ఆకుల ధరణీ ఇంటికి తాళం వేసుకుని బంధువుల ఇంటికి వెళ్ళాడు. ఉదయం వచ్చి చూడగా తాళం పగుల గొట్టి వుంది. ఇరువురూ సదుం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ ఐ మారుతి తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిత్తూరు క్లూస్ టీమ్ కు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి వేలిముద్రలు సేకరించారు. ఆంజనేయులు ఇంటిలో 29గ్రాముల బంగారు నగలు, 80వేలు నగదు పోయినట్లు ఆయన పిర్యాదు చేశారు. అదేవిధంగా ధరణీ ఇంటిలో 10 గ్రాముల బంగారం, వెండి గొలుసు చోరీ అయినట్లు చెప్పారు. వీటితో పాటు వీ ఆర్ వో ల గది తాళాలు పగుల గొట్టి గది నీ చిందర వందర చేశారు. అదేవిధంగా మరో రెండు ఇళ్ళలో దొంగలు తిరిగినట్లు ఐతే పిర్యాదు మాత్రం రాలేదని ఎస్ ఐ తెలిపారు. ఎస్ ఐ గారు సదుం మండలం చుట్టుపక్కల గ్రామస్తులు మరియు సదుం మండలం పరిధిలో ఉన్న ప్రజలకు జాగ్రత్తగా ఉండాలన్నారు

కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నదే ప్రజల ఆకాంక్ష :పిసిసి అధ్యక్షులు
ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు: పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర- చిత్తూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నదే దేశ ప్రజల ఆకాంక్షని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు. బుధవారం ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అనే నినాదంతో చిత్తూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా నగరంలోని గాంధీ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిసిసి అధ్యక్షులు విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తర్వాత కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలపడిందన్నారు. లౌకిక వాదం కలిగిన పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని దేశ ప్రజలందరూ కోరుకుంటున్నట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. పెన్షన్ మొదలుకొని అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ పట్ల ప్రజలందరు విసిగిపోయారన్నారు . విభజనలో పొందుపరిచిన హామీలను పూర్తిగా బిజెపి నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. విభజన హామీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయలేదో తెలపాలని ప్రశ్నించారు. దేశంలో రాజ్యాంగం ప్రజాస్వామ్యం పూర్తిగా అపహాస్యమైందని బిజెపి విధానం వల్ల దేశం విచ్ఛిన్నమైందన్నారు. దాన్ని రక్షించుకోవడానికి త్యాగ పోరాటాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతున్నట్లు చెప్పారు. ప్రత్యేక హెూదా అనేది ఆంధ్రుల హక్కుని, ఈ విషయంలో రాష్ట్ర ప్రజలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందన్నారు. రాష్ట్రాన్ని టిడిపి వైసిపి ప్రభుత్వాలు అప్పుల పాలు చేసినట్లు ఆరోపించారు. సాక్షాత్తు పార్లమెంటులో ఆమోదం పొందిన ప్రత్యేక హెూదాను అమలు చేయకుండా బిజెపి తుంగలో తొక్కిందన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి పూర్తిగా ఆహ్వానిస్తామని రెండు రాష్ట్రాల్లో ఆమె సేవలను వినియోగించుకుంటామన్నారు . ఈ విలేకరుల సమావేశంలో సి డబ్ల్యూ సి సభ్యుడు రఘువీరారెడ్డి, కాంగ్రెస్ నేతలు మేయప్పన్, తులసిరెడ్డి, చింతామోహన్, గౌతమ్, టిక్కీ రాయల్, పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కామధేను వాహనంపై గణనాధుడు

విశాలాంధ్ర - ఐరాల : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 28 వతేది గురువారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారు కామధేను వాహనం పై కాణిపాకం గ్రామ పురవీధులు గుండా ఊరేగుతూ భక్తులను అలరించారు. గత నెల 18 వతేది సోమవారం నుంచి అత్యంత వైభవంగా జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా 27 వతేది బుధవారం ధ్వజారోహణము తో ముగిశాయి.తిరిగి 28 వతేది గురువారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి,. ఈసందర్భంగా కానిపాకం నాయి బ్రాహ్మణ వంశస్థులుఆలయ ఉత్సవ ఉభయదార్లు గా వ్యవహరించారు. ఈమేరకు ఆలయ ఉభయదార్లు పగలు స్వామివారి మూలవిరాట్ కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంలో గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, అన్వేటి మండపం,బంగారు ధ్వజస్థంభం శుభద మండపం, వంటి ప్రదేశాలను వివిధరకాల పరిమళ పుష్పాలతో, మామిడి తోరణాలతో,అరటి బొద్దెలు తో సర్వాంగా సుందరంగా అలంకరించారు. అనంతరం రాత్రి వివిధ రకాల పరిమళ పుష్పాలతో రంగు రంగు ల విద్యుత్ దీపాలతో శోభయమానంగా అలంకరించిన చంద్ర ప్రభ వాహనము పై శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు, నడుమ ఘనంగా ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో వెంకటేశు,ఏ ఈవోలు విద్యాసాగర్ రెడ్డి,రవీంద్రబాబు, హేమమాలిని,ఎస్వీ క్రిష్టా రెడ్డి, హరి మాధవరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యన్.సోమశేఖర్,ఈఈ వెంకట నారాయణ, ఆలయ సూపర్ డెంట్లు కోదండపాణి, శ్రీధర్ బాబు,రంగస్వామి,టెంపుల్ ఇన్ స్పెక్టర్ లు పి.బాబు,పి.సురేష్ బాబు లతో పాటు ఆలయ సిబ్బంది, ఆలయ ఉభయదార్లు,వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరకు భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

విశాలాంధ్ర - వెంకటగిరి : భక్తులు తోపులాటకు తావు లేకుండా క్యూలైన్లలో సహనంతో అమ్మవారిని దర్శించుకొని వారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరుచున్నాను జిల్లా ఎస్పీ వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులకు బ్రీఫింగ్ చేసిన జిల్లా ఎస్పీ పీ. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.సుమారు 1,000 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం.సుమారు 2 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం.భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన భద్రత చర్యలు.ప్రణాళిక బద్ధంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి ఎక్కువ మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు.వెంకటగిరి పట్టణంలో 100 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.వెంకటగిరి పోలీస్ స్టేషన్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నాం. ఏ చిన్న ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ.జాతరసందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ ప్రాంగణం వద్ద పర్యటించి, క్యూలైన్లు అత్యవసర మార్గాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.జాతర నేపథ్యం:మహిమాన్వితమైన తిరుపతి జిల్లా వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతరకు జిల్లా ప్రజలు బ్రహ్మరథం పడతారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు కూడా వచ్చి ఈ జాతరలో అశేషంగా పాల్గొని మొక్కుబడి చెల్లించుకుంటారు. ఈ నేపథ్యంలో అందరూ మిక్కిలి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి, మొక్కులు చెల్లిస్తారు. ముఖ్యంగా ఈరోజు అర్ధరాత్రి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి వారు అత్యంత ప్రముఖమైన అలంకరణలో వెంకటగిరి పట్టణమంతా ఊరేగింపు గా భక్తులకు దర్శనమిస్తారు. ఆ సమయంలో అశేషంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం స్థానిక అమ్మవారి ఆలయంలో భక్తుల దర్శనార్థం రేపు పగలంతా ఉంటారు. రేపు సాయంత్రం మళ్లీ ఊరేగింపుగా పట్టణమంతా తిరిగి అమ్మవారి ప్రతిమను చెంప నరికి నిమజ్జనం చేస్తారు. అంతటితో జాతర పరి సమాప్తమవుతుంది.

పోలీసులకు బ్రీఫింగ్ మరియు బందోబస్తు ఏర్పాట్లు:

వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ గారు వెంకటగిరి పట్టణంలో బుధవారం నాడు శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ ప్రాంగణం నందు పర్యటించి క్యూలైన్లు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ డైవర్షన్ చేయు కూడళ్లను పరిశీలించి భద్రతాపరమైన చర్యలను గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వెంకటగిరి పట్టణం నందు బందోబస్తు విధులు నిర్వర్తించబోయే పోలీస్ అధికారులు, సిబ్బందికి అమ్మవారి జాతర బందోబస్తు విధుల గురించి బ్రీఫింగ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ భక్తుల ధన,మాన, ప్రాణాల రక్షణే ధ్యేయంగా మీకు నిర్దేశించిన విధులను తూచా తప్పకుండా నిర్వర్తించాలన్నారు.జాతరలో ఈరోజు రాత్రి జరిగే ప్రధాన ఘట్టమైన అమ్మవారి ఊరేగింపు, రేపు జరిగే చెంప నరకుడు (నిమజ్జనం) ఊరేగింపు లో సుమారు 2 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పొంగళ్ళు సమర్పించి, మొక్కులు తీర్చుకునే అవకాశం ఉన్నది. ఈ ఊరేగింపులో ఎలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఆకతాయిలను ఎక్కడికక్కడ నిలువరించాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. ఆలయ పరిసరాల్లో గానీ, ఊరేగింపు సమయంలో గానీ, చెంప నరికి నిమజ్జనం చేసే ప్రదేశంలో గానీ ఎలాంటి తొక్కిసలాట ఘటనలు జరగకుండా 50 మంది స్పెషల్ పార్టీ పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ట్రాఫిక్ నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ: అమ్మవారు వెంకటగిరి పట్టణం నడిబొడ్డున వెలసి ఉన్న నేపథ్యంలో అమ్మవారి భక్తుల సౌకర్యార్థం అవసరమైన చోట్ల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కొరకు ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుంది. దయచేసి స్థానిక ప్రజలు, భక్తులు ఈ విషయాన్ని గమనించి నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసి, పోలీసులకు తమ తోటి భక్తులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నేర నియంత్రణ చర్యలు:జాతర సందర్భంగా పిక్ పాకెటింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే పాత నేరస్తులను ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగింది. ఇతర జిల్లాల, రాష్ట్రాల నుంచి కూడా నేరస్తులు వచ్చి జాతరలో పాల్గొనే అవకాశం ఉన్నందున క్రైమ్ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పాత నేరస్తులను, అనుమానితులను ఎప్పటికప్పుడు అదుపులోకి తీసుకొని విచారిస్తూ నేరాలను కట్టడి చేస్తారన్నారు. ప్రజలకు ఎవరైనా గాని, ఏదైనా వస్తువులు గాని అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అప్రమత్తమై సమీపంలోని పోలీసులకు సమాచారం అందించి నేర నియంత్రణకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., విన్నవించారు.కానీ అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూం ని ఏర్పాటు చేసి దానికి 100 అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలు అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. దీనితోపాటు ఫేస్ డిటెక్టర్ కెమెరాలను కూడా ఏర్పాటు చేయడం వలన అనుమానితులు ఏ మూలన ఎక్కడ దాక్కున్నా ఈ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలనతో వారిని గుర్తించడానికి వీలుంటుందని తద్వారా అనుమానితులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు.

పోలీసు వారి సూచనలు:

భక్తులు తమ వెంట విలువైన ఆభరణాలు కానీ, వస్తువులు కానీ తీసుకొని రాకూడదు, ఒకవేళ తీసుకొని వస్తే తగు జాగ్రత్తలు పాటించాలన్నారుచిన్నపిల్లలతో వచ్చు తల్లులు తమ పిల్లలను జాగ్రత్తగా చూచుకొనవలెను, అజాగ్రత్తతో తప్పిపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉంటుంది కావున తొక్కిసలాట ను నిరోధించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీసు విభాగం చేపట్టింది. దయచేసి భక్తులు ఓర్పుగా ఉండాలి.జాతర సమయంలో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున దొంగల బెడద కూడా ఉంటుంది. అనుమానితుల గురించి వెంటనే పోలీసు వారికి తెలియజేయాలి. నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాల్లో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలి.అత్యవసర వాహనాలకు వెంటనే దారి ఇచ్చి సాటి మనిషి ప్రాణాన్ని నిలబెట్టాలి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శాంతి భద్రత కులశేఖర్ సాయుధ దళం శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి గూడూరు ఆర్డీవో కిరణ్, డిఎస్పీలు ఎస్బి గిరిధర, తిరుపతి ట్రాఫిక్ నరసప్ప, గూడూరు సూర్యనారాయణ రెడ్డి, నాయుడుపేట రాజగోపాల్ రెడ్డి, ఏఆర్ చంద్రశేఖర్, సిఐలు శ్రీనివాసులు ఎస్బి, రామకృష్ణ వెంకటగిరి, ఎస్సైలు, బందోబస్తు విధులు నిర్వర్తించబోయే పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు ఎంఆర్పీకే విక్రయించాలి

విశాలాంధ్ర-ఎర్రవారిపాలెం : ఎర్రవారిపాలెం మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారి జి ఖాదర్ బాషా తనికి చేసి ఎరువుల నిలువలు, ఎంఆర్పీ రేటుకు అమ్ముతున్నారా లేదా అన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎరువుల బస్తా బరువు తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు తప్పని సరిగా ఎంఆర్పీ రేటుకు అమ్మాలని ఆదేశించారు. రైతులు ఎరువులు కొనేటప్పుడు బస్తా పై ఎంఆర్పీ రేటు గమనించి ఆ మొత్తం మాత్రం ఇవ్వాలని, డీలర్లు నుంచి బిల్ తీసు కోవాలన్నారు.

ప్రతి పేదవారికి వైద్యం అందించాలి:ఎంపిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం : ముఖ్య మంత్రి జగన్ మొహన్ రెడ్డి ప్రతి పేదవారికి ఉచితంగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభిచండం జరిగిందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం ఆలత్తూరు గ్రామ పంచాయతీ వద్ద ఈ కార్యక్రమన్ని ఎంపీపీ ప్రారంబించారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు 150 రకాల జబ్బులకు మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. వైద్య అధికారులకు మీ జబ్బులు వివరాలు తెలియజేయాలని తెలిపారు. పేదల కోసం జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రోగులకు కంటి అద్దాలు, కే షిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో వైద్యుధికారులు డాక్టర్ యూసఫ్, భువనేశ్వరి, పాండియన్,దివ్య తేజ,సర్పంచ్ పుష్పాంజలి,డిటి లక్ష్మీపతి, బిల్ కలెక్టర్ హరికృష్ణ,కార్యదర్శి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంభం వారి పల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- సదుం : సదుం మండలం కంభం వారి పల్లి సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు 0-6 సంవత్సరాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది. వీరికి లోపా పోషణ నివారణ మరియు రక్తహీనత లేకుండా చేయుటకు సంపూర్ణ ఆరోగ్యం కొరకు పౌష్టికాహారంతో కూడిన న్యూట్రిషన్ స్టాళ్లను ఏర్పాటు చేసి ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ బి. మల్లీశ్వరి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అంగన్వాడీ టీచర్స్ ,ఎండిఓ జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ వి.ధనుంజయ రెడ్డి, సర్పంచ్ పీర్. మహేష్, మండల కార్యకర్తలు మెడికల్ స్టాఫ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాంని విజయవంతంగా చేయడం జరిగింది.

గడపగడపలో ఆత్మీయ పలకరింపు
మోహిత్ రెడ్డికి సామిరెడ్డిపల్లి ప్రజల అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర - పాకాల : తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం పాకాల మండలం సామి రెడ్డి పల్లి గ్రామపంచాయతీలో చేపట్టిన గడపగడపకు పాదయాత్ర కార్యక్రమంలో గడపగడపలో ఆత్మీయ పలకరింపు లభించింది. ప్రతి గడప లో మహిళలు హారతులు పట్టారు. భారీ పూలమాలతో, బాణసంచా పేల్చి , డప్పు వాయిద్యాల లతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. తాము చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఆయన వెంటే నడుస్తున్నామని వచ్చే ఎన్నికల్లో అదే అభిమానాన్ని మీపై చూపిస్తామంటూ ఆయనకు హామీ ఇచ్చారు. సామిరెడ్డిపల్లి ,సామిరెడ్డిపల్లి హరిజనవాడ ,తోటపల్లి , కోనపురెడ్డిపల్లి ,పెద్ద పాకాల , పెద్ద పాకాల హరిజనవాడలో పాదయాత్ర నిర్వహించిన మోహిత్ రెడ్డి సామిరెడ్డిపల్లిపంచాయతీలో 2. 39 కోట్లతో ప్రతి పల్లెలో సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల ఏర్పాటుతో పాటు రైతు భరోసా కేంద్రం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టి నట్లు ప్రజలకు వివరించారు వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యేందుకు ప్రజలు సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భర్త ఇంటి ముందు భార్య ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -చిత్తూరు: భర్త రెండో వివాహం చేసుకున్నా డని నిరసిస్తూ భర్త ఇంటి ముందు భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం చిత్తూరులో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తిరుపతి కి చెందిన షభానా కు చిత్తూరు మండి వీధికి చెందిన నాశీర్ తో వివాహం జరిగింది. అప్పట్లో 9 లక్షల రూపాయల కట్నం,24 సవరాల బంగారు ఇచ్చి షబానా తల్లిదండ్రులు వివాహం చేశారు. పెళ్ళి అయినప్పటి నుండి అదనపు కట్నంకోసం షభానా ను నాసిర్ వేధిస్తూ ఉండడంతో ఏప్రిల్ నెలలో నాసిర్ పై దీశ స్టేషన్ లో షబానా ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల బంగారుపాళ్యం కు చెందిన అమ్మాయి తో నాసిర్ కు రెండవ వివాహం జరిగినట్లు బంధువులు షబానాకు తెలిపారు .దీంతో నాసిర్ ఇంటిముందు షబానా దర్నా చేపట్టింది, ఆమెకు మద్దతుగా అధిక సంఖ్యలో బంధువులు నాసిర్ ఇంటివద్దకు చేరుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ నేపథ్యంలో షబానా ధర్నా చేస్తూ తన వద్ద ఉన్న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో బంధువులు వారించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిన బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్ : పద్మావతి అతిధ గృహం వద్ద గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బి.సి కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్ని కలసి బి.సి ఉద్యోగుల సమస్యలను వివరించిన బి సి ఎంప్లాయిస్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్. ఈ కార్యక్రమం లో శ్రీనివాసులు, ఈ తులసీ రామ్, టి.గోపాల్,వీర కిరణ్,ముని కేశవులు,గిరి శ్రీనివాస్,కళ్యాణకట్ట అధ్యక్షులు కొప్పర్తి వెంకటసుబ్బయ్య,కొప్పర్తి శివ,వెంకటేశ్వర్లు బాలకృష తదితరులు పాల్గొన్నారు.

పొలకల పంచాయతీ కార్యదర్శిగా డి .చిరంజీవి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయతీ కార్యదర్శిగా డి. చిరంజీవి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు పంచాయతీలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు భాస్కరరావు, వేణుగోపాల్ నాయుడు, జ్యోతి రెడ్డి, సురేందర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు టే రిన్ రెడ్డి, శేషాద్రి మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు..

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

శానిటేషన్ సిబ్బందిని మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర- తిరుపతి : రుయా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి మోసం చేస్తున్న 1 సర్వీస్ మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. తిరుపతి రుయా హాస్పిటల్ లో పని చేస్తున్న స్వీపర్లకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సూపర్డెంట్ గారికి ఈరోజు ఉదయం 10 గంటలకు వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ రాయలసీమలోనే పేరు ప్రఖ్యాతలుగాంచిన తిరుపతి రుయా హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బంది ముసుగులో కోట్ల రూపాయలు అవినీతి జరుగుతున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శానిటేషన్ సిబ్బందికి మినిమం వేజెస్ 16 వేల రూపాయలు ఇవ్వాలని రెండు సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ ఇవ్వడంతో 1 ఫ్యాకల్టీ అండ్ ప్రాపర్టీ మేనేజర్ సర్వీస్ వారు కాంట్రాక్ట్ తీసుకొని కార్మికుల్ని పొట్ట కొడుతున్నారని అన్నారు. హాస్పటల్లో పనిచేయడానికి శానిటేషన్ సిబ్బంది రెండు వందల మంది కి కాంట్రాక్ట్ ఎత్తుకోగా 120 మందితో మాత్రమే పని చేపిస్తూ 200 మంది పేర్లుతో మాస్టర్ వేయించుకొని 16 వేల రూపాయల జీతం ఇవ్వకుండా రెండు సంవత్సరాలుగా పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా పారిశుద్ధ కార్మికుల్ని మోసం చేస్తున్నారని వాపోయారు. కార్మికుల పేరుతో దోపిడీ చేస్తున్న 1 సర్వీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రుయా హాస్పటల్ సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు స్పందిస్తూ ఐదు రోజుల్లో వారికి నోటీసులు ఇచ్చి కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, ఎన్ శ్రీరాములు ,పద్మనాభరెడ్డి, మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి:బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్ లో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం కూడా కొనసాగించారు. ఈ దీక్షలకు జనసేన నేత కొట్టే సాయితో పాటు జనసైనికులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. ఇపుడు మళ్లీ నారా లోకేష్‌పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడానికి కుట్ర చేస్తున్నారన్నారు. ప్రజలు ఇది గమనించి నారా కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంటు,మండల, పట్టణ,గ్రామ,వార్డు నేతలు పాల్గొన్నారు.

జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లతో సర్వసిద్ధం చేశారు ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంకటగిరిలో నేతన్న నేస్తం కార్యక్రమం నిర్వహించిన సమయంలో వెంకటగిరి జాతరను రాష్ట్ర పండుగగా పెంచడంతో ఈ జాతరను వైభవంగా నిర్వహించాలని ఘటోత్సవం నుండి నేటి వరకు పట్టణంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు డాన్స్ ప్రోగ్రాములు నిర్వహించారు జబర్దస్త్ టీంతో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు ఈ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వెంకటగిరి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి చొరవ చూపించి జానపద నృత్యాలను ఏర్పాటు చేయించారు. ఈ జాతరను ఎంతో వైభవంగా నిర్వహించాలని అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అన్ని ఏర్పాట్లతో పూర్తి చేశారు. ఈ జాతరను ప్రతి సంవత్సరం వినాయక చవితి పండగ తర్వాత వచ్చే మొదటి బుధవారం ఒకటో చాటింపు రెండవ బుధవారం రెండో చాటింపు వేస్తారు. తదుపరి ఆదివారం ఘటోత్సంతో ప్రారంభమై జరుగుతుంది. మూడవ వధువు గురువారలో జాతర పూర్తవుతుంది. కొన్ని దశాబ్దాలుగా ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు 1714 సంవత్సరం ఇక్కడ జాతర జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. 1917 వ సంవత్సరంలో కలరా తీవ్రస్థాయిలో వ్యాపించి పెద్ద సంఖ్యలో జనన నష్టం జరగడంతో అప్పటి రాజా భారీ ఎత్తున శీతల యాగం జరిపించి అప్పటినుండి జాతర చేయడం ఆచారంగా మారింది. జాతర చాటింపు రోజు నుండి పట్టణంలో శుభకార్యాలు చేయరు. జాతర అనంతరం శుభకార్యాలు నిర్వహిస్తారు. ఈ జాతరను 1992 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పురజనుల సహకారంతో వైభవంగా నిర్వహించబడుతుంది.

లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : హెల్త్ కేర్ సెంటర్, చెన్నై వారి సహకారంతో లోకా ఫౌండేషన్ వారు అభివృద్ధి చేస్తున్న వరల్డ్ మోడల్ గ్రామాలైన మొక్కల చేను, ధరకాస్తు లలో ఈ రోజు జరిగిన ఉచిత వైద్య శిబిరం లో 400 మందికి ఆరోగ్య పరంగ పెద్దలకు మధుమేహం, రక్తపోటు వైద్య పరీక్షలు నిర్వహించి మరియు స్త్రీలకు నెలసరి సమస్యలు, రొమ్ము కాన్సర్ గురించి అవగాహన కల్పించి లొకా ఫౌండేషన్ వారి హెల్త్ కార్డులను ఇవ్వడం జరిగింది.అదేవిధంగా వాతావరణ మార్పులు వలన వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణి చేశారు. రేపు గురువారము ఉదయం గాంధిపురం, మధ్యాహ్నం రామీ రెడ్డి పాలెం (రామాపురం) గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి, రుద్రా దాసాజీ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. హెల్త్ కేర్ సెంటర్ నుండి డాక్టర్లు అనురాధ, మదీనా (స్త్రీల గర్భ కోశ నిపుణులు), ఆనంద్ రాజ్ (చిన్న పిల్లల వైద్యులు), రూపిని (జనరల్ ఫిజిసియన్) మరియు వైద్య సహాయకులు (నర్స్) వైద్య పరీక్షలు నిర్వహించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల విశ్రాంతి గది ప్రారంభం

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చాగణం లలితమ్మ, భాస్కరరావు మెమోరియల్ ట్రస్టు దాతృత్వంతో మహిళల కోసం ప్రత్యేక విశ్రాంతి గదులను ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీ శంకర్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు.మూడు లక్షల రూపాయలు నిర్మాణ వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు లో విద్యార్థినులకు కుట్టు, డ్రైవింగ్ వంటి వాటిలో శిక్షణ అందిస్తామని హామీఇచ్చారు. విద్యార్థులు సమాజ నిర్మాణం, సేవలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూదన వర్మ,ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ అగరం తారాలక్ష్మి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నాయకులు పద్మనాభ రెడ్డి కన్నుమూత
పలువురు ప్రముఖులు నివాళులు

విశాలాంధ్ర-వాకాడు:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి సోదరుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నేదురుమల్లి పద్మనాభ రెడ్డి బుధవారం కన్నుమూసారు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అస్వస్థతకు గురై వాకాడులోని తన ఇంటి వద్దే తుది శ్వాస విడిచారు.పద్మనాభ రెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హుటా హుటాన బయలుదేరి పెదనాన్న భౌతిక కాయాన్ని వద్ద చేరుకున్నాడు అదేవిధంగా గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు,ఎమ్మెల్సీ మేరిగా మురళి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,కోట,వాకాడు, చిట్టమూరు,చిల్లకూరు మండలాల నుండి ఆయన అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పద్మనాభ రెడ్డి మృతి చెందడంతో వాకాడు మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పరిశ్రమల స్థాపనతో యువతకు మెరుగైన ఉపాధి: జిల్లా కలెక్టర్
జిల్లాలో రెండు పరిశ్రమలు వర్చువల్ విధానంలో ప్రారంభం - ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కి శంఖు స్థాపన చేసిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర- తిరుపతి : విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ సింగిల్ డెస్క్ విధానంలో అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న గౌ. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విధాలా అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలుపుతూ, తిరుపతి జిల్లా లో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూల వాతావరణం, రవాణా ఇతర సౌకర్యాలు ఉన్నాయని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరింత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు.బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో మొత్తం రూ. 3008 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏడు పరిశ్రమల యూనిట్లు, 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరియు 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు వర్చువల్ గా ప్రారంభోత్సవం మరియు భూమి పూజను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిశ్రమల ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపగా తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కే వెంకటరమణ రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటీ సంజీవయ్య, నగరపాలక మేయర్ శిరీష, జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి తో కలిసి హాజరయ్యారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో రూ.2,294 కోట్లతో ఏర్పాటు చేయనున్న వివిధ ఏడు పరిశ్రమల యూనిట్ల ద్వారా 4,300 మందికి, రూ.714కోట్లతో ఏర్పాటు చేయనున్న 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా 3155 మందికి, రూ.57.69 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న 13 సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా 260 మందికి ప్రత్యక్షంగా మరియు ఈ మొత్తం యూనిట్ల ద్వారా దాదాపు 30 వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా లో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూల వాతావరణం, రవాణా ఇతర సౌకర్యాలు ఉన్నాయని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరింత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నేడు తిరుపతి జిల్లాకు సంబంధించి నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్ లో 66.49 ఎకరాలలో ఉన్న పరిశ్రమ రూ. 825 కోట్ల పెట్టుబడితో 1050 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పనతో గ్రీన్ ల్యామ్ సౌత్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యూనిట్ వర్చువల్‌గా ప్రారంభం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కింద డిపి చాక్లెట్ (కోకోవా) యూనిట్ రూ. 325 కోట్ల పెట్టుబడితో 250 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పనతో వరదయ్య పాలెం మండలం రెండవ యూనిట్ ను వర్చువల్ గా ప్రారంభం దీనితో 18000 మంది రైతులకు మేలు చేకూరుతుందని, సంవత్సరానికి 40 వేల మెట్రిక్ టన్నులకో ఉత్పత్తి అవుతుందని, రూ.4.46 కోట్ల పెట్టుబడితో ఉపాధి కల్పనతో వాకాటి కండ్రిగ, ఓజిలి మండలం నందు ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిటుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా భూమి పూజ చేసారని ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని, కంపెనీ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రీన్ లామ్ పరిశ్రమ ద్వారా హై ప్రెజర్ లామినేటెడ్ మరియు వుడ్ బేస్డ్ పార్టికల్ బోర్డుల తయారీ నేడు ప్రారంభం చేయబడిన గ్రీన్ లామ్ సౌత్ లిమిటెడ్ ద్వారా ఉత్పత్తి జరగబోతున్నదని అన్నారు. అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2020 - 25లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్బికే మార్క్ ఫెడ్ ద్వారా సేకరించబడిన పంటల మిగులు ఉత్పత్తులను ప్రాసెస్ చేయ దానికి రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒకటి వంతున సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడంలో భాగంగా ఓజిలి మండలం వాకాటి కండ్రిగలో నేడు సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ శంఖు స్థాపనతో ఆరు నెలల నుండి సంవత్సరం లోపు ప్రారంభించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ లామ్ ప్రెసిడెంట్ యుఎస్ శర్మ, డి.పి కోకోవా ఎండీ దుర్గా ప్రసాద్, జీఎం ఫైనాన్స్ రమణలు సి ఎం క్యాంపు కార్యాలయం నుండి హాజరవగా, తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ప్లాంట్ నుండి ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని, ప్లాంట్ హెచ్ ఆర్ శంకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అలాగే కలెక్టరేట్ విసి హాల్ నుండి గ్రీన్ లామ్ ప్రతినిధులు కృష్ణ మోహన్, రాధాకృష్ణ, శ్రీనివాస రెడ్డి హాజరవగా వ్యవసాయ శాఖ జేడి ప్రసాద రావు, ఏపీఐఐసీ నాయుడుపేట స్పెషల్ జోన్ జడ్ఎం చంద్రశేఖరయ్య, ఐలా కమిషనర్ నాయుడుపేట స్పెషల్ జోన్ కన్నాలి తిరుపాలయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో కాలుష్య రహిత స్థిరమైన హరిత పద్ధతులపై సదస్సు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ది ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'కాలుష్య రహిత స్థిరమైన హరితహిత పద్ధతులు' అనే అంశంపై బుధవారం శ్రీసిటీలో సదస్సు జరిగింది. స్థిరత్వ విధానాలు, జీరో పొల్యూషన్ సాధన రోడ్‌మ్యాప్, గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2023 తదితర అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్, సదస్సు ప్రారంభ ఉపన్యాసంలో పర్యావరణ పరిరక్షణ, కార్పొరేట్ బాధ్యతను దృష్టిలో పెట్టుకొని పరిశ్రమల స్థాపన, ఇతర సామాజిక మౌళిక సదుపాయాల కోసం నిబద్ధతతో సమగ్ర వృద్ధిని సాధించే లక్ష్యంతో శ్రీసిటీ ఎలా ముందుకు సాగుతోందన్నది వివరించారు. -చెన్నై చాప్టర్ ఛైర్మన్, ఒలింపియా గ్రూప్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ చోర్డియా మాట్లాడుతూ, శ్రీసిటీ మరియు వివిధ పరిశ్రమలు అమలు చేస్తున్న సుస్థిరత కార్యక్రమాలను ప్రశంసించారు. కార్బన్ ఉద్గారాలను పెంచకుండా, పర్యావరణ అనుకూల వ్యూహాలతో ముందుకు సాగే కంపెనీలు, సంస్థలను నెట్-జీరో (పూర్తి కాలుష్య రహితం) కంపెనీలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఎలా ప్రతి సంస్థ కూడా 'నెట్ జీరో' కంపెనీగా పిలువబడాలని కోరారు. పచ్చదనం, స్థిరత్వ విధానాలు, నెట్-జీరోకు మార్గదర్శకాలపై ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ఆనంద్ వర్చువల్ ప్రసంగాన్ని అందించారు. నెట్-జీరో ఆలోచన స్వీకరణను వేగవంతం చేయడానికి, నెట్-జీరోలో భాగంగా విద్యుత్ శక్తి, నీరు, వ్యర్థాల నిర్వహణకు సంబంధించి గ్రేడింగ్ విధానాలను ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధన విస్తరణను వేగవంతం చేయడం, ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం, కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, పారిశ్రామిక ప్రక్రియలను మార్చడం తదితర అంశాలు నెట్-జీరో సాధనలో కీలకాంశాలుగా ఆయన పేర్కొన్నారు. వరల్డ్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, +20, దీ20, సంయుక్తంగా నవంబర్ 23-25 మధ్య చెన్నైలో నిర్వహిస్తున్న గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ ఎక్స్‌పో ఈవెంట్‌కు హాజరు కావాలని ఆయన పరిశ్రమల ప్రతినిధులను ఆహ్వానించారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సదస్సు నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించడం లక్ష్యంగా జీవన నాణ్యతను మెరుగుపరచడం, సామాజిక ఆర్థిక వృద్ధిని పెంపొందించడం తదితర శ్రీసిటీ పర్యావరణ అనుకూల విధానాలను వివరించారు. కార్బన్-న్యూట్రల్ సిటీగా మారడానికి శ్రీసిటీ నిబద్ధత, దేశంలోని ప్రముఖ గమ్యస్థానంగా ఎలా ఎదిగిందో ఆయన చెప్పారు.శ్రీసిటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ ఎంతో ప్రయోజనకరమైన సదస్సు నిర్వహించినందుకు ఐజిబిసి, సిఐఐ వక్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రతినిదులు చురుగ్గా పరస్పర చర్చల్లో పాల్గొని, వివిధ అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సుమారు 60 మంది కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు ఇందులో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష
బియ్యపు పవిత్రరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు శ్రీరామరక్ష అని బియ్యపు పవిత్రరెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి మండలంలోని బివిపురం గ్రామ సచివాలయం పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే జగన్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి 24 మంది రోగులకు డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ కి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు భానుమూర్తి యాదవ్, జె సి ఎస్ మండల కన్వీనర్ నాగుర్ రెడ్డి, ఇతర గ్రామస్థాయి నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

మంచి థ్రిల్లర్ యాక్షన్,ప్రేమ కథా చిత్రం స్పార్క్
తిరుపతిలో సందడి చేసిన స్పార్క్ చిత్రం యూనిట్

విశాలాంధ్ర- తిరుపతి : పాన్ ఇండియా స్థాయిలో మంచి థ్రిల్లర్, యాక్షన్, ప్రేమ సమ్మేళనంతో రూపొందించిన స్పార్క్ చిత్రం ఒక కొత్త బెంచ్ మార్క్ నిలిచి ప్రేక్షకులను ఆకట్టుందని స్పార్క్ హీరో విక్రాంత్ తెలిపారు.నవంబర్ 17వ తేదీన స్పార్క్ చిత్రం విడుదల నేపథ్యంలో చిత్రం యూనిట్ తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన సందర్భంగా బుధవారం ఓ. ప్రైవేటు హెూటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్పార్క్ చిత్రంలోని రెండవ పాటను,ట్రైలర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఈ చిత్రం కథ, స్క్రీన్ప్లే దర్శకుడు,హీరో విక్రాంత్ మాట్లాడుతూ సినిమా అంటే తనకెంతో ఇష్టం కావడంతో ప్రత్యేక శిక్షణ పొందానన్నారు. తెలుగులో రాజమౌళి,సుకుమార్.తమిళ దర్శకుడు శంకర్ అంటే తనకెంతో ఇష్టమని,ఈ నేపథ్యంలో యూఎస్ లో జరిగిన కొన్ని యథార్థం సంఘటనలను బేస్ చేసుకొని కొంత కల్పితతో ఈ చిత్రాన్ని రూపొందించడం జరిగిందన్నారు.చక్కటి లోకేషన్స్,అద్భుత స్క్రీన్ప్లే తో రూపొందించిన ఈ చిత్రం దర్శకులు రాజమౌళి, సుకుమార్,శంకర్ షేడ్స్ ఉంటాయని తెలిపారు. కుటుంబ సమేతంగా అందరూ చూసి ఆనందించేలా థ్రిల్లింగ్, ప్రేమ,యాక్షన్తో పాటు హాస్యంతో ఉంటుందన్నారు. నవంబర్ 17న తెలుగు, తమిళం,మలయాళం కన్నడ వంటి భాషల్లో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఈ చిత్రం హీరోయిన్ మెహరీన్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఒక అద్భుతమైన రీతిలో రూపొందించిన చిత్రం స్పార్క్ అని,ఈ చిత్రం అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు.స్పార్క్ చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

సీమాంధ్ర డ్రగ్స్ డీలర్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షుడిగా పివి రత్నం
రాష్ట్ర కమిటి సభ్యుడిగా నందా మెడికల్స్ నరసింహులు
అభినందనలు తెలిపిన శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సీమాంధ్ర డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ (ఏపీ స్టేట్) రాష్ట్ర అధ్యక్షుడుగా పివి రత్నం, రాష్ట్ర కమిటీ సభ్యుడుగా నందా మెడికల్స్ నరసింహులు ఎంపికయ్యారు. సీమాంధ్ర డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ (ఏపీ స్టేట్) ఎన్నికల ఆదివారం తిరుపతిలో జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లా అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా, తిరుపతిలో ఉన్న గెలాక్సీ మెడికల్ అధినేత పివి రత్నంగారిని రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా శ్రీకాళహస్తి నందా మెడికల్ నరసింహులును ఎన్నుకున్నారు. ఈ శుభ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా డ్రగ్ అసోసియేషన్ ట్రెజరర్ నరసింహులు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేట పట్నంలోని మెడికల్ షాప్ ఓనర్లు పై కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ఎన్నుకోబడిన అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కి అభినందనలు తెలిపారు. ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున ఆశీర్వాదం మరియు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మెడికల్ షాప్ ఓనర్ల చేతుల మీదుగా పూలమాల, శాలువతో అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పీవీ రత్నం మాట్లాడుతూ నా మీద నమ్మకం పై అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సీమాంధ్రలోనే అన్ని మెడికల్ షాప్ ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. నందా మెడికల్స్ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సభ్యునిగా అవకాశం ఇచ్చినందుకు రత్నం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా మెడికల్ షాప్ లోని ప్రతి ఒక్కరు తప్పక ప్రభుత్వ విధి విధానాలు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు.

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ సర్వే ఫలితం వెల్లడి

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మ్యూచువల్ ఫండ్ హౌస్లో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్,భారతీయ పెట్టుబడిదారులలో రిస్క్ కాంప్రహెన్షన్ ని నిర్ధారించడానికి పెట్టుబడిదారుల సర్వేను నిర్వహించింది.దేశవ్యాప్తంగా 1700 మంది యాక్సిస్ ఎంఎఫ్ పెట్టుబడిదారుల నుండి ఈ సర్వేకు స్పందనలు అందాయి. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్లో ఇన్వెస్టర్ల వైఖరి,రిస్క్ అవగాహనపై పరిజ్ఞానాన్ని పొందడం ఈ అధ్యయనం యొక్క లక్ష్యం.సర్వే నుండి తీసుకోబడిన అంశాలపై యాక్సిస్ ఎఎంసీ ఎండి అండ్ సీఈఓ బి గోప్ కుమార్ స్థానిక తిరుమల బైపాస్ రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేటు హెూటల్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ వద్ద పెట్టుబడిదారులకు తమ పెట్టుబడి ప్రయాణంలో నావిగేట్ చేయడంలో సహాయపడటమే కాకుండా వారి ఆర్థిక లక్ష్యాలు, మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్మెంట్ వివిధ అంశాలను అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి బాధ్యతాయుతమైన పెట్టుబడి భాగస్వాములుగా మా పాత్రకు మేము విలువిస్తాము అని అన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని జడ్పీ సిఈవో తనిఖీ

విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణ వనం ఎంపిడిఓ కార్యాలయాన్ని జడ్పీ సిఈవో ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులు రిజిస్టర్లను పరిశీలించి అందుబాటులో వున్న అధికారులు, సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్ష, గడప గడపకు మన ప్రభుత్వం, వైస్సార్ గృహ నిర్మాణ పథకంలపై సమీక్ష నిర్వహించిచారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నారాయణ వనం శేఖర్, అధికారులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్ళూరుపేట పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కళ్ళత్తూరు శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థాన ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైయస్సార్సీపి నాయకులు కలతూరు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, నాయుడుపేట వైఎస్ఆర్సిపి నాయకులు ముచ్చలగుంట రమణారెడ్డి, తదితరులు పాల్గొని కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కళతూరు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రెండవ సారి కూడా సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులుగా పదవిని కట్టబెట్టినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు మెప్మా సభ్యులు స్వప్న, భారతి, వైఎస్ఆర్సిపి నాయకురాలు రాజ సులోచనమ్మ, జగదీష్, తిరుపాలు,శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి వెండి గిన్నె విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి బుధవారం హైదరాబాదు నగరం కొండాపూర్ కు చెందిన వీఎస్ బీ రమామూర్తి కుటుంబ సభ్యులతో కలిసి సుమారు రూ.60వేలు విలువ చేసే వెండి గిన్నె విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలిపి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

18న ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - గూడూరు : జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పట్టణ ప్రజలందరికీ వైద్య నిపుణులతో ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఏఎస్ఎం శారద తెలిపారు. బుధవారం గూడూరులోని 13వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్షపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. బీపీ, హెచ్ బీ పరీక్షలు నిర్వహించారు. 18వ తేదీన ఉచిత వైద్య పరీక్షల కోసం కూపన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏ. మంజుల, డీ. పార్వతి, వాలంటీర్ సురేఖ పాల్గొన్నారు.

నేదురుమల్లి పద్మనాభరెడ్డి మరణం వైసీపీకి తీరని లోటు:ఎంపీ

విశాలాంధ్ర- తిరుపతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి సోదరుడు నేదురుమల్లి పద్మనాభరెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పద్మనాభ రెడ్డి కృషిని ఎంపీ స్మరించుకొన్నారు. స్టాండింగ్ కమిటీ మీటింగ్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి ఫోన్‌లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

ముక్కంటి సేవలో అశ్వినీ నాచప్ప

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం ప్రముఖ క్రీడాకారిణి అశ్వినీ నాచప్ప కుటుంబ సభ్యులతో కలసి దర్శించు కున్నారు. ఆలయ అధికారులు ఈమెకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అశ్వినీ నాచప్ప మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

డ్రగ్స్ డీలర్ అసోసియేషన్
రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నరసింహులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీకాళహస్తికి చెందిన నంద మెడికల్స్ అధినేత నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీమాంధ్ర డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ (ఏపీ స్టేట్) ఎన్నికలు ఆదివారం తిరుపతిలో నిర్వహించారు. తిరుపతికి చెందిన గెలాక్సీ మెడికల్ అధినేత పివి రత్నంను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా నరసింహులుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేటకు చెందిన మెడికల్ షాప్ యజమానులు నరసింహులును సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.